**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:12-03-2025** **సమయం: 1.10 P.M.**

**ముఖ్యాంశాలు**

1. దేశానికి దిక్సూచిగా ఉండేలా రాష్ట్రాన్ని నిర్మించేందుకు అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజకీయ పార్టీలకు పిలుపు నిచ్చారు.
2. అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగం కాంగ్రెస్ నేతల విలేకరుల సమావేశంలా ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు.
3. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారులు, హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి (RRR) తదితర పనులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుంచి సానుకూల స్పందన లభించిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.
4. ఉన్నత విద్యాశాఖలో పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల అధ్యాపకులుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను విద్యాశాఖ ఈ రోజు అందజేయనుంది.

.....................................................

**Governor:**

దేశానికి దిక్సూచిగా ఉండేలా రాష్ట్రాన్ని నిర్మించేందుకు అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజకీయ పార్టీలకు పిలుపు నిచ్చారు. బడ్జెట్ సమావేశాలు ఈ రోజు ప్రారంభమైన నేపథ్యంలో ఉభయ సభల సభ్యులనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించారు. సమ్మిళితత్వం, స్వయం సమృద్ధి, సాధికారతలతో కూడిన రాష్ట్రంగా

ఆవిర్భవించాలన్న లక్ష్యం.. నిర్ణయాత్మకమైన నాయకత్వం, సాహసోపేత సంస్కరణలు, ప్రజా కేంద్రంగా సాగించే సుపరిపాలనతో సాకారం అవుతుందని అన్నారు. రాష్ట్ర పురోగతిని సాధించే ప్రణాళికగా, పౌరుల ఆకాంక్షలను నెరవేర్చేదిగా, సుస్థిర రాష్ట్ర రూపకల్పనకు ప్రతీకగా బడ్జెట్ నిలుస్తుందని గవర్నర్ అభివర్ణించారు. పునరుత్పాదక ఇంధనం, కృత్రిమ మేధ, హైటెక్ పరిశ్రమలలో తెలంగాణను అగ్రగామిగా నిలపడం ద్వారా తన ప్రభుత్వం సుస్థిరతతో పాటు పురోగతికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. AI సిటీ, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల సహకారంతో ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధి అవకాశాల్ని పెంపొందించడానికి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టినట్లు జిష్ణుదేవ్ వర్మ చెప్పారు.

**(Soundbyte- గవర్నర్ 1)**

MSL

**మహిళా శక్తి**

సంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 33 మంది మహిళా డ్రైవర్లకు స్థిర ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేయాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం సిమెంట్ ఇటుకల తయారీలో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు విడతల వారీగా సిమెంట్ ఇటుకల తయారీ మిషన్లు, ఇతర సామాగ్రిని అందజేశారు.

SANGAREDDY. PTC

**రైతు నేస్తం**

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ కోట శివ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాలను ఆయన ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తూ..

సౌండ్ బైట్...కోట శివ కృష్ణ....

పిటిసి, మంచిర్యాల జిల్లా...

**MNREGA**

సొంత ఊరిలోనే ఉపాధి కల్పించి గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం జిల్లాలోని విజయవంతంగా అమలు అవుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ఈ పథకంలో భాగంగా సుమారు 600 మంది కూలీలు పనిచేస్తున్నట్లు ఏపీవో రవి కుమార్ ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు.

**సౌండ్ బైట్**

PTC-B.KGM

**నియామక పత్రాలు**

ఉన్నత విద్యాశాఖలో పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల అధ్యాపకులుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను విద్యాశాఖ ఈ రోజు అందజేయనుంది. హైదరాబాద్ రవీంద్రభారతిలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపకులుగా ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామక పత్రాలు అందజేస్తారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు 1,292 మంది, పాలిటెక్నిక్ అధ్యాపకుల పోస్టులకు 240 మందిని TGPSC ఎంపిక చేసింది. కొత్తగా నియామకాలు పొందిన వారికి బోధన పద్ధతులపై విద్యాశాఖ శిక్షణ ఇవ్వనుంది.

డెస్క్

**సీఎల్పీ సమావేశం**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష సమావేశం అసెంబ్లీ కమిటీ హాలులో ఈ మధ్యాహ్నం జరగనుంది. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. బడ్జెట్ సమావేశాల

నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. ఇదిలా ఉండగా, BJLP ఛాంబర్లో బీజేపీ ఎమ్మెల్యేలు ఈ రోజు సమావేశమయ్యారు. శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

డెస్క్

**కేటీఆర్**

ఇదిలా ఉండగా అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగం కాంగ్రెస్ నేతల విలేఖరుల సమావేశంలాగ ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని ఆరోపించారు. రైతులకు 20 నుంచి 30 శాతానికి రుణమాఫీ జరగలేదని, సాగు నీటి సంక్షోభం, రైతుల ఆత్మహత్యల గురించి, కాంగ్రెస్ చేసిన అప్పుల గురించి గవర్నర్ ప్రస్తావించలేదని ఆరోపించారు.

డెస్క్

**అసెంబ్లీ ముట్టడి**

విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించింది. బడ్జెట్లో 30 శాతం విద్యా రంగానికి కేటాయించాలని డిమాండ్ చేసింది. నిరసనకు దిగిన విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

డెస్క్

**సమీక్ష**

ఆసిఫాబాద్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.
ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

**జాతీయ రహదారులు**

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరు, హైదరాబాద్ ప్రాంతీయ వలయ రహదారి (RRR) తదితర పనులపై కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ నుంచి సానుకూల స్పందన లభించిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నిన్న సాయంత్రం రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలతో కలసి కేంద్ర మంత్రి గడ్కరీని కలుసుకొన్న రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన పూర్వ పనులు పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకొంటామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు కోమటిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి కోమటి రెడ్డి సమావేశమయ్యారు. వచ్చే రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పీటీసీ, నల్లగొండ

**రైతులు**

సాగుకు నీటి విడుదలలో జాప్యం జరిగి పంటలు ఎండిపోతే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఈ రోజు హెచ్చరించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ డిబిఎమ్ 54, 57 కాలువ ద్వారా రబి కాలానికి పంటలకు నీరు సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో క్షేత్రస్థాయిలో సాగునీరు అందుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.
వరంగల్ జిల్లా పీటీసీ

**బొగ్గు గనులు**

ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి మైనింగ్ విభాగంలో మూతపడిన డోర్లీ రెండవ ఉపరితల గనులను నాగపూర్ కోల్ కంట్రోల్ కార్యాలయ ఓఎస్డి సందీప్.ఎస్.పరంజపే, సుబ్రహ్మణ్యం బెల్లంపల్లి ఏరియా ఇన్చార్జి జిఎం నరేందర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మూతపడిన గనుల పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణ పనులను పరిశీలించారు.

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

**బీఏసీ సమావేశాలు**

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే అంశంపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరుగుతోంది. స్పీకర్ చాంబర్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి హాజరైన బీఏసీ సభ్యులు ఉభయసభల నిర్వహణపై చర్చిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. డెస్క్

**తుమ్మల**

మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా పసుపు పంట కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. మార్చిలో అధిక మొత్తంలో పసుపు పంట మార్కెట్ చేరుకునే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో రైతులు నష్ట పోకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

డెస్క్